# 'గౌరవెల్లి'ని అడ్డుకున్న పాపం ప్రతిపక్షాలది



అక్కన్నపేట : విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు సాంబరాజు

- మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ సర్కారే.. సతీశ్‌కుమార్ గెలుపు పక్కా
- పొన్నం దిగజారి మాట్లాడుతున్నాడు
- కరీంనగర్‌లో గెలువని పొన్నం.. హుస్నాబాద్‌లో ఎలా గెలుస్తడు..?
- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సాంబరాజు

అక్కన్నపేట, అక్టోబర్ 17 : లక్షా ఆరువేల ఎకరాలకు సాగునీరందించే గౌరవెల్లి ప్రాజెక్ట్ తుది దశ పనులను అడ్డుకున్న పాపం ప్రతిపక్షాలదని, రైతులు, ప్రజల ఉసురుతగలి ఆ పార్టీలు నాశమవుతాయని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, హుస్నాబాద్‌లో సతీశ్‌కుమార్ గెలుపు ఖాయమన్నారు. హుస్నాబాద్‌లో జరిగిన తొలి ప్రజా ఆశీర్వాద సభను చూసిన కాంగ్రెస్, బీజేపీ నాయకుల మతి భ్రమించిందన్నారు. హుస్నాబాద్ మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, మంత్రి హరీశ్‌రావు సహకారంతో విశేష కృషి చేశారన్నారు. ప్రాజెక్ట్ పనులు తుది దశకు చేరి ప్రారంభోత్సవం జరిగితే ఇక్కడ ప్రతిపక్షాలకు పుట్టగతులుండనే కుటిల బుద్ధితో పర్యావరణం అనుమతులు లేవంటూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్‌లో(ఎన్‌జీటీ)లో కేసులు వేసి ప్రాజెక్ట్‌ను అడ్డుకుంటున్నారని విమర్శించారు. రైతుల సంక్షేమం, ప్రజల శ్రేయస్సుకు బీఆర్ఎస్ సర్కారు నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. తొమ్మిదేండ్లలో బాగుపడిన తెలంగాణను మళ్లీ నాశనం చేసేందుకు ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని పేర్కొన్నారు. త్వరలోనే ప్రజలు కాంగ్రెస్, బీజేపీ నాయకులకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌పై మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. కరీంనగర్‌లో గెలువనని పొన్నం ప్రభాకర్.. హుస్నాబాద్‌లో ఎలా గెలుస్తాడని ప్రశ్నించారు. పొన్నం ప్రభాకర్ తన స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని చెప్పారు. మాజీ జడ్పీటీసీ బీలూనాయక్ మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్ట్‌ను సీఎం కేసీఆర్ స్వయంగా సందర్శించి ప్రాజెక్ట్‌ను రీడిజన్ చేయించి, కాళేశ్వరం ద్వారా గౌరవెల్లికి నీళ్లు తీసుకొచ్చారన్నారు. దశాబ్దాల నాటి కలను నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్ దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అందరివాడని, పార్టీలకు అతీతంగా సహాయ, సహకారాలు అందించారని తెలిపారు. ఇప్పటికైనా పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కందుల రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రవీందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు యాస శ్రీనివాస్, సోషల్ మీడియా మండల కన్వీనర్ రాజు, నాయకులు కుమారస్వామి, కిషన్‌నాయక్, సాంబరాజు, తిరుపతినాయక్ తదితరులు పాల్గొన్నారు.



మల్లయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

## మాజీ ఎమ్మెల్యే చినమల్లయ్య జయంతి

హుస్నాబాద్, అక్టోబర్ 17 : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం, బీసీ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఇందుర్తి మాజీ ఎమ్మెల్యే దేశిని చినమల్లయ్య జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా దేశిని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఎమ్మెల్యేగా చినమల్లయ్య చరిత్రలో నిలిపోయారని తెలిపారు. నాలుగు పర్యాయాలు పేదల అభివృద్ధి కోసం పాటుపడ్డాడని కొనియాడారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు రవీందర్‌గౌడ్, నాయకులు గట్టు వెంకన్న, పచ్చిమట్ల శ్రీనివాస్, రాంప్రసాద్, రాజేందర్, రామస్వామి, వీరన్న, బీక్యానాయక్, రాజమల్లు, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ తూమ్ అంజిరెడ్డి మృతి



అంజిరెడ్డి (ఫైల్)

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 17 : రెండు దశాబ్దాలకుపైగా ప్రజలకు సేవ చేసిన మాజీ జడ్పీటీసీ తూమ్ అంజిరెడ్డి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఎంపీటీసీగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన అంజిరెడ్డి ఆ తర్వాత పీఏసీఎస్ డైరెక్టర్‌గా, కుకునూరుపల్లి సర్పంచ్‌గా వరుసగా రెండుసార్లు గెలిచారు. అనంతరం కొండపాక జడ్పీటీసీగా ప్రజలకు సేవలందించారు. 2019 ఎన్నికల్లో తన భార్య ఉమాఅంజిరెడ్డిని ముద్దాపూర్ సర్పంచ్‌గా గెలిపించుకున్నారు. 3 నెలల క్రితం తన భార్య తూమ్ ఉమా మృతిచెందగా, మంగళవారం అనారోగ్యంతో అంజిరెడ్డి మృతి చెందాడు. 3 నెలల వ్యవధిలో తల్లి ఉమా, తండ్రి అంజిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుమారుడు తూమ్ శ్రీకాంత్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, సర్పంచులు, ఎంపీటీసీలు అంజిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

## నేడు ప్రజా ఆశీర్వాద సభ

బెజ్జంకి, అక్టోబర్ 17 : మండలంలోని రేగులపల్లిలో బుధవారం ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సభకు రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరవుతారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

## ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 10 : జనగామలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ బీఆర్ఎస్ మద్దూరు, ధూళిమిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోశ్‌కుమార్, మంద యాదగిరి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో సీఎం కేసీఆర్ సభకు తరలించినట్లు తెలిపారు. సభ విజయవంతం కావడంతోనే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయమైందన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

బెజ్జంకి, అక్టోబర్ 17 : మండలంలోని గూడెం గ్రామ పవనపుత్ర అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. యూత్ గౌరవ అధ్యక్షుడిగా పరశురాములు, అధ్యక్షుడిగా దొంతి హరీశ్, ఉపాధ్యక్షులుగా భీమ్‌రెడ్డి అమరేందర్‌రెడ్డి, గూడెల్లి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా యాలల శివకుమార్, కోశాధికారిగా సందవేణి వెంకటేశ్, కార్యవర్గ సభ్యులుగా పైడి వెంకటేశ్, మహంకాళి శేఖర్, కల్లూరి మహేశ్, అజయ్, చంద్ర, రాజు, అనిల్, ధనరాజ్‌ను ఎన్నుకున్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

చేర్యాల, అక్టోబర్ 17 : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని యోగా గురువు బీర్కూరి మనోహర్ తెలిపారు. మంగళవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యోగా శిక్షణ ద్వారా వ్యక్తిత్వ వికాసంతోపాటు శారీరక, మానసిక వికాసం, అలవడుతుందన్నారు.

# రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై తప్పుడు ప్రచారం తగదు

ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు



ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, అక్టోబర్ 17 : రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అంశంపై ప్రతిపక్ష నాయకులు తప్పుడు ప్రచారం చేయడం తగదని, ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణీశ్రీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు సీఎం కేసీఆర్ చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సర్కారు ఏర్పాటు కావడం, జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ప్రభుత్వ ఏర్పాటైన నెల రోజుల్లో చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలతో కలిపి చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. జనగామలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు చేర్యాల నుంచి భారీగా తరలివచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మేడిశెట్టి శ్రీధర్, అధికార ప్రతినిధి మంచాల కొండయ్య, క్రిస్టియన్ మైనార్టీ చేర్యాల ప్రాంత అధ్యక్షుడు బీరెడ్డి ఇన్నారెడ్డి, బీఆర్ఎస్ జాయింట్ సెక్రటరీ బూరగోని తిరుపతిగౌడ్, నాయకులు రామగల్ల బాబు, నర్ర ఐలయ్య, మహేందర్, అవుశర్ల కిశోర్, ఆకుల నరేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

# గాయత్రీదేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత



హుస్నాబాద్ టౌన్ : పూజా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితావెంకన్న, మహిళలు

కొండపాక, అక్టోబర్ 17 : మండలంలోని మర్పడగ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జునస్వామి క్షేత్రంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విజయదుర్గామాత గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మాజీ చైర్మన్ రాజేశంగౌడ్, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు విఠల్, నర్సింహారెడ్డి, రాజు, రవీందర్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

**మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు..**

హుస్నాబాద్ టౌన్, అక్టోబర్ 17 : దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని భక్తులకు సూచించారు. కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

APGVB
**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**
హెడ్ఆఫీస్: వరంగల్ శాఖ: చేర్యాల్ (5165)

**స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం)**
**రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ , చేర్యాల్ (5165) శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **రుణగ్రహీత : శ్రీ రణం మల్లేశం, తండ్రి శంకరయ్య,** నివాసం: ఇం.నెం. 11-46, ఆకునూర్ గ్రామం, చేర్యాల్ మండలం, సిద్దిపేట-506223, ఫోన్: 7780451928, AATL-Poultry ఖాతా నం. 73151467844 వారికి **14-07-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం AATL-Poultry ఖాతా నం. 73151467844, **14-07-2023** నాటికి **రూ. 3,20,078/- (మూడు లక్షల ఇరవై వేల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే)** + వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు. మీరు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ||వాటితో కలిపి పై సదరు మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు వంతున 15-07-2023 నుండి వర్తింపుతో భవిష్యత్ వడ్డీ కూడా చెల్లించాలి.

సదరు డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత రుణగ్రహీతలు/హామీదారులు మిగిలిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **12-10-2023న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు AATL-Poultry ఖాతా నం. 73151467844, **14-07-2023** నాటికి **రూ. 3,20,078/- (మూడు లక్షల ఇరవై వేల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, ఛార్జీలు, ఖర్చులు కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, చేర్యాల్ శాఖ** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 8లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**

పట్టాదారు పాస్‌బుక్ నం. T195580 (పాత) T10030051773 (కొత్త) ప్రకారం **శ్రీ రణం మల్లేశం, తండ్రి శంకరయ్య,** నివాసం: ఇం.నెం. 11-46, ఆకునూర్ గ్రామం, చేర్యాల్ మండలం, సిద్దిపేట-506223 పేరున ఉండి సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలం, ఆకునూర్ గ్రామంలో సర్వే నం. 440/A/1/1: 0-23.50 గుంటలు, సర్వే నం. 442/C/1 : 0-27.50 గుంటలు, సర్వే నం. 449/A/1 : 0.26 గుంటలు, సర్వే నం. 462/1/1: 0-004 గుంటలు, మొత్తం విస్తీర్ణం ఎ. 2-01 గుంటలు వద్దగల సర్వే నం. 440/A/1/1, 442/C/1, 449/A/1, 462/1/1, విస్తీర్ణం: ఎ. 2-015 గుంటలు మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** రణం శ్రీనివాస్ మరియు రణం వెంకటేశ్వర్లు వ్యవసాయ భూమి, **దక్షిణం:** రణం సత్యనారాయణ వ్యవసాయ భూమి, **తూర్పు:** తక్కలకుంట, **పడమర:** ఆకునూర్ నుండి దూళిమిట్ట రోడ్.

**తేది: 12-10-2023, ప్రదేశం: సిద్దిపేట** **సం/-అధీకృత అధికారి, APGVB, RO-సిద్దిపేట**